# తెలుగుటాకీలు అభివృద్ధి పొందాలంటే?

హిందీలోను బెంగాలీలోను టాకీలు అద్భుతంగా అభివృద్ధిపొందుతూ వుండడం, వీని కేవిధానా తీసిపోని ఆంధ్రంలో మాత్రం అవి శైశవస్థితిలోనే వుండడం ఎవరికైనా ఆశ్చర్యం కలిగించకపోదు. అంటే దక్షిణదేశంలో నుతికెక్కిన చిత్రాల్ని మనవారూ తీశారు. తీస్తున్నారు. అయితేమాత్రం? ఇతర భాషల్లోలాగ అభివృద్ధికి రావాలంటే ఇంతమాత్రం చాలదు. అందుచేత క్రింది విషయాల్నికూడా ఆలోచిస్తే బాగుంటుందేమో.

నటీనటులు కేవలం డబ్బుకోసమే ప్రాకులాడుతూ, ఫిల్ములలో నటించడం అంతా రాగాలు ఊడ్చుడంతోటే వుందనుకుంటే చాలదు. వారికి సినీమాలంటే యేమిటో, ఆ కళ ఎట్లా ఆరాధించాలో ఆ కళ తెలిసిన వారి ఆజ్ఞల ఏలా మన్నించాలో తెలిసి వుండాలి. వీనికి తోడుగా ప్రపంచ జ్ఞానం, విద్యకూడా అవసరం. అపుడే వారూ, కళాకూడా అభివృద్ధికి రావడానికి అవకాశాలుంటాయి.

డైరెక్టర్లు డబ్బు తక్కువ అవుతుందని దారినిపోయే యెవర్నో పట్టుకొనివచ్చి తర్ఫీతుచేసి పనికొస్తాడనుకుంటే వుపయోగంలేదు. అటుగాకుండా బాగాతెలుసు మాకని గర్వించే నటకావతంసులను చేరదీసి వారు తమయిష్టప్రకారం మెలగడానికి బదులుగా వారియిష్టప్రకారమే తాము నడుచుకొంటూవుంటేకూడ అభాసమే. ఫిల్ముతీసేవార్ని, చూచేవార్ని భయపెట్టేలాగు సింహగర్జనాలు చేస్తూ తైతెక్కలాడే వారివల్లగూడా ఇంతే వుపయోగం. ఒకవేళ ప్రేక్షకులు — రసౌచిత్యం ఎఱుంగక — దీనికి సంతోషిస్తే సంతోషించవచ్చు. డబ్బుకూడా రావచ్చు. కాని ఫిల్ములలో మాత్రం అభివృద్ధికి దారివుండదు. డైరెక్టర్లు సరియైన నటీనటకబృందాన్నే యేర్పరుచుకోవాలి. ఫిల్ముపరిశ్రమనుగురించి చాలా అనుభవంకూడా సంపాదించివుండాలి. ఏక్టర్లవల్లనైతేయేమి, యితరమార్గాల వల్లనైతేయేమి వీరికి కష్టాలు రావచ్చు. కష్టాలొచ్చాయని తీసేఫిల్ములు పాడుగా తియ్యడానికంటే వూరకుండడమే ఉత్తమం.

ముప్పాతికామువ్వీసం తెలుగుఫిల్ములు — అన్నిఫిల్ములగతి అంతే — పాడుగావడానికి ప్రేక్షకుల అభిరుచులే కారణం. వారికి ప్రకృతికి ప్రతిరూపం అయిన చిత్రాలట్టే రుచింపవు. ఎవరైనాసరే — సమయాసందర్భాలు విడిచి — పాడాలి. ఏ నటుడైనా సరే శివమెత్తినట్లు దుముకాలి; హుంకరించాలి; గర్జించాలి. లేకుంటే వారికి నచ్చదు. అందుచేత వీరికిష్టమువచ్చినట్లెల్లా డైరెక్టర్లు, ఆభాసంగా చిత్రాల్ని తయారుచేస్తారు. లేకపోతే కర్చుపెట్టిన డబ్బంతా పాడుచేసుకొంటామేమో అని భయం.

ఫిల్ములు తీయడానికి ఎంతసేపూ పురాణకథలే రాణించవు. ఫిల్ములు జనుల అభిరుచులబట్టి వారి నానందింపజేసే వుద్దేశం

తోనే తయారుచేయబడుతవి అనుకొన్నావారిని ఫిల్ములమూలంగా బాగుపడ చేయ డానికూడా డైరెక్టర్లు శ్రద్ధతీసికోవాలి. ఎంత చాకచక్యంచూపినా, ఎంతప్రవీణత



శ్రీరంజిని -- 'లవకుశ', 'కృష్ణలీల', 'శశిరేఖ', 'సతీతులసి' వీనియందు ప్రధాన పాత్రను ధరించి ప్రఖ్యాతిబడసినది. శ్రీ పుల్లయ్యగారి నిర్వాహణమున లవకుశయందు ప్రదర్శించిన నేర్పు ఈమె ఇతర చిత్రములందు జూపజాలక పోయినది.

ప్రదర్శించినా నిరంతరము కుప్పిగంతులువేసే హనుమంతరాయుని, చిత్రవిచిత్రాలుగా

## తెలుగుటాకీలు అభివృద్ధి పొందాలంటే?

వెన్నదొంగలించే గోపాలకృష్ణయ్యని, తత్కాలానికి ప్రేక్షకులుచూచి కిచకిచలతో ఆనందింతురేమోగాని దానివల్ల వారేమీ నేర్చుకోరు; బాగుపడరు. అంతకంటె ముఖ్యమైన వుద్దేశాలు సంఘటనలు వుండే విషయాల్ని ఫిల్ములుదీస్తే సంఘం బాగ



దాసరి కోటిరత్నం — 'సక్కుబాయి', 'అనసూయ', 'లంకాదహనం' అను చిత్రములందు నటించినది. సక్కుబాయి భూమికను చాలనేర్పుతో నిర్వహించినది.

పడుతుంది. ఇపుడు ముఖ్యంగా మనదేశానికి సంఘం అభివృద్ధిఅయ్యే - దేశాభ్యు యాకిని — ఫిల్ము లవసరం. వీనిలోనే జనాభిరుచులను, వారి కానందంగలి

విషయాలను, వారు నేర్చుకోవలసిన వాటిని కూడా అనుసంధానం చేయొచ్చు. ఇపుడిపుడే ఒక సాంఘిక చిత్రం బైలుదేరింది. ఇటువంటి సాంఘిక చిత్రాలు - చాలా బైలుదేరవలసి వున్నవి. భారతీయులకు రాజకీయ చిత్రాలు చాలా ఆకర్షణీయం అని కొంతమంది అంటారుగాని అవి పూర్తిగా సాధ్యమయ్యే అవకాశాలు మనకు లేవు ప్రభుత్వం ఒప్పుకోదు కాబట్టి. కాని యితర విధాల సంఘం బాగుపడే చిత్రాలు ప్రయత్నిస్తే సఫలం కలుగుతుంది.

ఈలా వ్రాయడంలో, ఆంధ్రదేశంలో కళారాధకులుగాని, నిపుణులైన నటీనటకులుగాని, నిర్వాహనశక్తి అనుభవంగల డైరెక్టర్లుగాని లేరనే అభిప్రాయం లేదు ప్రసిద్ధులు వున్నారు. వీరంతా యేకీభవిస్తే కళారాధనతో పాటు సంఘాభివృద్ధి కలుగుతుంది. ఇపుడు ఫిల్ములు తయారు చేస్తూ వుండేవారు తయారుచేయ సంకల్పం వున్నవారు కూడా యీ విషయాలు గమనిస్తారని అనుకుంటున్నా.

ఇంకో మాట. స్టుడియోల్లో నీతినియమాల గురించి వినబడే హృదయదారణ విషయాల్ని ఫిల్ము పరిశ్రమకు సంబంధించిన వారంతా చక్కచేస్తారని ఆశయం. లేకపోతే అది ఫిల్ము పరిశ్రమకే కాకుండా, సంఘానికే తీరని కళంకం అవుతుంది.

(ఎ డ్రీమర్)

## త్వరలో ప్రదర్శింపబడబోవు తెలుగు చిత్రములు

మోహినీ రుక్మాంగద మదరాసునందు నేషనల్ మూవీటోన్ కంపెని లిమిటెడ్ వారిచే తయారుచేయబడుచున్నది. రామతిలకం, గగ్గయ్య మొదలగు వారిందు నటించుచున్నారు. ఇది ప్రాచీనసంప్రదాయముల ననుసరించి తీయబడుచున్నట్లు తెలియుచున్నది.

### వీర అభిమన్య

బొంబాయి సాగర మువీటోన్ స్టుడియోలో తీయబడుచున్నది. పులిపాటి వెంకటేశ్వర్లు, నాగభూషణరావు, కమలాబాయి, యిందులో పాత్రల నిర్వహించుచున్నారు.

### ప్రేమవిజయము

ఇండియన్ సినీటోన్ వారి సాంఘిక చిత్రము. ఇదియే తెలుగున మొదటి సాంఘిక చిత్రమనవచ్చును. ఇందు నటించిన పాత్రధారులందరిదివఱకే సుప్రసిద్ధులనిపించుకొనకున్నను చక్కగ నటించినట్లు తెలియుచున్నది.

### శశిరేఖాపరిణయము

స్వకీయులైన, సుప్రసిద్ధ డైరెక్టరు పి. వి దాసు గారిచే 'వేల్సుపిక్చర్స్'నందు ప్రారంభింపబడినది. త్వరలోనే విడుదలగానున్నది. దీనిలో రాజేశ్వరరావు, శ్రీరంజని మొదలగు పెక్కుమంది పేరొందిన నటకులు పాల్గొనుచున్నారు.

### సతీతులసి

ఆంధ్రదేశములోని సుప్రసిద్ధ నటీనటకులందరిందు పాల్గొనుచున్నారు. కథ కవికోకిల రామిరెడ్డిగారిది. బి. ఎస్. రాజయ్యగారిందులోని సంగీతమున పాల్గొనుచున్నారు. దీనిని నెల్లూరు శ్రీరామాఫిలిమ్సువారు తయారుచేయుచున్నారు.

ఇంకను, గుంటూరు ఈస్టిండియా పిక్చర్సువారి రుక్మిణీకళ్యాణము, మోహినీరుక్మాంగదయును, స్టార్ కంబైన్స్ లిమిటెడ్ వారి సారంగధరయును, దేవదత్తా ఫిలిమ్సువారి సతీసులోచనయు త్వరలో విడుదలయగునని తెలియుచున్నది.